TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 18 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . సోమవారం 01 డిసెంబర్ 2025 వెల 4:00

“నిజాయితీ” ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

## ఉద్యోగులకు శుభవార్త

### ఖాతాల్లోకి రూ.707కోట్లు



**హైదరాబాద్, నవంబర్ 30 (నిజాయితీ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇచ్చిన మాట ప్రకారం వరుసగా నాలుగవ నెలలోనూ శుభవార్త వినిపించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తుంది అనే విషయాన్ని తాజా చర్యతో ఉద్యోగులకు అర్థమయ్యేలా చెప్పే ప్రయత్నం చేసింది.

విడతల వారీగా పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్ దారులకు తెలంగాణ ప్రభుత్వం న్యాయపరంగా రావాల్సిన నిధులు, ఆర్థిక ప్రయోజనాలను అందించే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగాల బిల్లులకు 707.30 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ప్రభుత్వ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పెండింగ్ బిల్లులు ఉన్న నేపథ్యంలో పెండింగ్ బిల్లుల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు విడతలవారీగా పెండింగ్ బిల్లులను చెల్లిస్తోంది.

707.30కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు ఈ క్రమంలోనే నవంబర్ నెలలకు సంబంధించిన బకాయిలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. నవంబర్ నెల కు సంబంధించి 707.30 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. ఉద్యోగ సంఘాలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రతినెల 700 కోట్లకు పైగా ప్రభుత్వం విడుదల చేస్తోంది. ప్రభుత్వం చెల్లిస్తున్న పెండింగ్ బకాయిలు ఇవే గత నాలుగు నెలలుగా విడతలవారీగా ప్రభుత్వం క్లియర్ చేస్తున్న ఈ బిల్లులలో గ్రాట్యుటీ, జిపిఎఫ్, సరెండర్ లీవ్ మరియు వివిధ అడ్వాన్స్‌లు ఉన్నాయి. ఎంతోకాలంగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్ దారులు, కొత్తగా రిటైర్ అయిన ఉద్యోగులు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల విషయంలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఉద్యోగులకు రిలీఫ్ దీంతో వారి సమస్యల పరిష్కారానికి దృష్టి సారించిన తెలంగాణ ప్రభుత్వం ఈ మేరకు వారికి చెల్లించాల్సిన బకాయిల విషయంలో కీలక హామీ ఇచ్చింది. విడతలవారీగా చెల్లింపు చేస్తామని ప్రకటించింది. ఈ క్రమంలోనే వరుసగా నాలుగవ నెల బకాయిలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. దీంతో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు విడతల వారీగా బకాయిలు ఇస్తున్న క్రమంలో కాస్త రిలీఫ్ అవుతున్నారు.

## కొండగట్టు పుణ్యక్షేత్రంలో ఘోర అగ్నిప్రమాదం

### భారీగా ఆస్తి నష్టం



**మల్యాల/జగిత్యాల, నవంబర్ 30 (నిజాయితీ) :** తెలుగు రాష్ట్రాల్లో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలగజేస్తున్నాయి. జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అభయ హనుమాన్ విగ్రహం నుంచి ప్రధాన రహదారి వరకు వరుసగా ఉన్న బొమ్మల దుకాణాలు మంటల్లో దగ్ధమయ్యాయి. శనివారం అర్ధరాత్రి ఘటన జరగగా భారీ ఆస్తినష్టం జరిగినట్టు చెబుతున్నారు. సమ్మక్క-సారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఈ తరహా ఘటన అందరినీ షాక్ కి గురి చేస్తోంది.

అర్ధరాత్రి సుమారు 11 గంటల సమయంలో బొమ్మల దుకాణాల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని అంటున్నారు. ఆ తర్వాత మంటలు వేగంగా వ్యాపించడంతో మొత్తం 32 బొమ్మల దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయని వాపోతున్నారు. దీంతో కోట్లాది రూపాయల విలువైన సామగ్రి తగలబడిందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఒక్కో దుకాణంలో రూ.8 లక్షల నుండి రూ.10 లక్షల వరకు స్టాక్ ఉన్నట్లు వ్యాపారులు వాపోతున్నారు.

స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను అదుపు చేశారు. కానీ అప్పటికే దుకాణాలు పూర్తిగా కాలిపోయినట్టు స్పష్టం చేశారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం కొంత ఊరటనిచ్చే విషయం. ఇక షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ భారీ అగ్ని ప్రమాదం సంభవించినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. కేసు నమోదు చేసి అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తు చేపట్టినట్టు వివరించారు. వేలాది మంది వచ్చే సమ్మక్క-సారలమ్మ జాతర కోసం కొండగట్టు ప్రాంతం సిద్ధమవుతుండగా.. అనుకోని విధంగా ఈ అగ్ని ప్రమాదం జరగడం స్థానికుల్లో విషాదం నింపుతోంది.

## రాహుల్, సోనియా గాంధీలపై కేసు నమోదు



**న్యూ ఢిల్లీ, నవంబర్ 30 (నిజాయితీ) :** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై ఆదివారం ఢిల్లీ పోలీసు ఆర్థిక నేరాల శాఖ (ఈఓడబ్ల్యూ) తాజాగ కేసు నమోదు చేసింది. ఎన్ఫోర్సమెంట్ డైరెక్టరేట్ (ఈడి) ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా దాఖలు చేసినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సామ్ పిత్రోడ్డా సహా యంగ్ ఇండియన్ సంస్థకు చెందిన పలువురు డైరెక్టర్లు కూడా కేసులో నిందితులుగా పేర్కొన్నారు. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (అజెఎల్) ఆస్తుల స్వాధీనంలో మోసం, కుట్ర, మిస్యూస్ ఆరోపణలు చేస్తున్నట్లు కేసులో పేర్కొంది. ఈ కేసులో ఐపీసీ 420 (మోసం), 406 (క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్), 403 (అనధికారిక వినియోగం), 120%దీ% (క్రిమినల్ కుట్ర) సెక్షన్లు నమోదు చేశారు. అజెఎల్ కు చెందిన వేల కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులను యంగ్ ఇండియన్ సంస్థకు కేవలం 50 లక్షల రూపాయలకు బదిలీ చేసిన విధానంపై ప్రధానంగా ఈ కేసు కేంద్రీకృతమైంది.

ఈ పరిణామంపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇది రాజకీయ ప్రతీకార చర్య అని ఆరోపించింది. రాబోయే పార్లమెంటు వింటర్ సెషన్ నేపథ్యంలో ఈ కేసు రాజకీయంగా పెద్ద చర్చకు దారితీసే అవకాశముంది.

## శ్రీలంకకు భారత్ సహాయం

### ఆపరేషన్ బంధు భారీ విరాళం





**న్యూఢిల్లీ/కొలంబో, నవంబర్ 30 (నిజాయితీ)** దిత్వా తుపాన్ ప్రభావంతో తీవ్ర వరదలు, భూకమ్మీలు ముంచెత్తిన శ్రీలంకకు భారత ప్రభుత్వం అత్యవసరంగా భారీ సహాయాన్ని పంపించింది. ఆపరేషన్ సాగర్ బంధు పేరుతో భారత్ చేపట్టిన సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి.

శ్రీలంక అంతటా భారీ వర్షాల వల్ల వందలాది గ్రామాలు నీట మునిగిపోగా, మరణాలు, గాయాలు, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. పరిస్థితి దిగజారడంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ సానుభూతి వ్యక్తం చేస్తూ, తక్షణ సహాయానికి ఆదేశాలు జారీ చేశారు. భారత వైమానిక దళంకు చెందిన సి-130జె, ఐఎల్ -76 విమానాలు మొత్తం 21 టన్నుల అత్యవసర సహాయక సామగ్రి ం టెంట్లు, బ్లాంకెట్లు, టార్పాలిన్లు, రెడీ టు ఈట్ ఫుడ్ ప్యాక్‌లు, మెడికల్ కిట్లు ం శనివారం తెల్లవారుజామున కొలంబోకు చేరవేశాయి. అదనంగా, భారత నౌకాదళం పంపిన ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ ఉదయగిరి నౌకల ద్వారా డ్రై రేషన్, తాగునీరు, అత్యవసర సరుకులు అందించబడినట్లు భారత్ హైకమిషన్ ప్రకటించింది. ఎన్డిఆర్ఎఫ్ నుండి 80 మంది రక్షణ సిబ్బంది, పడవలు, శిథిలాల తొలగింపు పరికరాలు, శోధన బృందాలు శ్రీలంకలో సేవలందిస్తున్నారు. స్థానిక ప్రభుత్వం భారత సహాయ చర్యలను ప్రశంసిస్తూ, మొదటి స్పందించిన దేశం భారత్ అని పేర్కొంది. తాజా పరిస్థితుల్లో, మరిన్ని సహాయ నౌకలు, వైమానిక రవాణా సర్వీసులు సిద్ధంగా ఉంచినట్లు భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి.

### తెలంగాణకు అసలైన శత్రువులు

## ఆ నలుగురు

▸ అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు సాగనంపారు.



**జడ్చర్ల, నవంబర్ 30 (నిజాయితీ)** తెలంగాణ రాష్ట్రానికి అసలైన శత్రువులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు అని ప్రజలు గుర్తించి, గత అసెంబ్లీ ఎన్నికల్లో వారిని ఓడించి తగిన బుద్ధి చెప్పారని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తెలిపారు. ఆదివారం జడ్చర్ల పట్టణంలో తన అనుచరులతో కలిసి స్థానిక మీడియాతో మాట్లాడారు. తెలంగాణ విలన్ కాంగ్రెస్ అని చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. కాంగ్రెస్ రాష్ట్రం ఇచ్చినందుకు, రెండు సంవత్సరాల్లో అభివృద్ధి పథంలో నడిపినందుకు విలన్ అనడం తప్పుగా ఉందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలను మర్చిపోయి, ధర్నా చౌక్‌లు ఎత్తేసినందుకు, మహిళలకు మంత్రి పదవులు ఇవ్వనందుకు, దళితులకు ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి హామీలు ఉన్నా నెరవేర్చనందుకు ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం నేర్పారని మల్లు రవి చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క ఎంపీ సీటు కూడా దక్కలేదన్నారు, ఏడు చోట్ల డిపాజిట్లు పోగొట్టడం ప్రజల తీర్పు అని స్పష్టం చేశారు. కేటీఆర్ మాటలు మాట్లాడే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించాలని, ప్రజలు అంతా గమనిస్తారని హెచ్చరించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తాయని మల్లు రవి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జడ్చర్ల పట్టణ అధ్యక్షుడు మినాజ్, నాయకులు దాల్ ఖాజా, అశోక్ యాదవ్, మాలిక్ షాకీర్, సర్ఫరాజ్ ఆసిఫ్, సుల్తాన్ కింగ్, కాజా పాల్గొన్నారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# కాంగ్రెస్‌లో చేరిన కుమ్మర్లు

## పార్టీలోకి స్వాగతించిన ఎంఎల్‌సి దామోదర్ రెడ్డి

**తెలకపల్లి, నవంబర్ 30 (నిజాయితి) :** మండల కేంద్రానికి చెందిన శాలివాహన (కుమ్మరి) సంఘం యువకులు ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీ మారుతున్నామని బహిరంగ ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి మండలం నాయకులు నాగర్‌కర్నూల్ జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలుస శ్రీరాములు నేతృత్వంలో ఈ చేరిక జరిగింది.

పార్టీలో చేరిన వారిలో శాలివాహన సంఘం అధ్యక్షులు జి.భక్త తుకారాం, ఉపాధ్యక్షులు గుండూర్ యుగేంధర్, జి.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గుండూర్ అర్జున్, కోశాధికారి జి.రమేష్, సహాయ కార్యదర్శులు జి.వెంకటయ్య, బి.మహేష్, కార్యవర్గ సభ్యులు జి.సాయికిరణ్, జి.లింగం సీనియర్ వృత్తిదారులు జి.నారాయణ, జి.యాదయ్య, చిన్నయ్య, వి.బాలస్వామి ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ వారణాసి శ్రీనివాసులు సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, బొమ్మసాని రాముడు, మండల మైనారిటీ అధ్యక్షులు జిలాని, నిస్సార్, మల్లేష్ గౌడ్, కొమ్ము అనిల్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



# జనరల్ స్థానంలో పోటీ చేయడానికి సిద్ధమైన బిసి మహిళ

## భర్తను కిడ్నాప్ చేసి దుర్మార్గంగా హింసించి మూత్రం తాగించిన అహంకారి



**నల్లగొండ, నవంబర్ 30 (నిజాయతి) :** నల్గొండ జిల్లా నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎల్లమ్మగూడెం గ్రామంలో డిసెంబర్ 11వ తేది రోజు జరిగే మొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి జనరల్ మహిళ రిజర్వేషన్ వచ్చింది. శనివారం రోజు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి సిద్ధంగా ఉన్న సందర్భంలో ఆ బీసీ యాదవ మహిళ యొక్క భర్తను అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఉట్కూరి సందీప్ రెడ్డి కిడ్నాప్ చేసి చాలా ఘోరంగా పరాభవించి మూత్రం తాగించడాన్ని తెలంగాణ రాష్ట్రం బీసీ సంఘం నాయకుడు అప్పల మాసయ్య యాదవ్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఆధునిక ప్రజాస్వామ్య పరిపాలనలో బీసీ ప్రజలకు జరుగుతున్న వివక్షతో కూడిన పరాబవాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్ ఇస్తాము అని మోసం చేసి రెడ్డిల పరిపాలనలో బీసీ ప్రజలను సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు లేదు బీసీ ప్రజలు మేము రెడ్డిలం పోటీ చేస్తే మాకు ఓటు వేసే బానిసలుగా ఉండాలని ఇంత దుర్మార్గంగా తెలంగాణ రాష్ట్రంలో రెడ్డిల యొక్క తీరును, రెడ్డిలు ఇంత నీచంగా వ్యవహరిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రం లోని బీసీ ప్రజలు అందరూ ఇప్పటికైనా సరే సిగ్గు తెచ్చుకొని కలిసి మెలిసి ఏకమై ఇప్పుడు జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఏ రెడ్డిలకు, ఏ దొరలకు భయపడకుండా, రెడ్డిలకు, వెలమలకు అమ్ముడు పోకుండా, బానిసలు కాకుండా బీసీ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు మన బీసీ ప్రజలు అందరూ ఓటు సద్వినియోగం చేసుకొని మన బీసీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసే బీసీలను సర్పంచులుగా గెలిపించుకోవాలని సర్పంచ్ అభ్యర్థి భర్త

అసలేం జరిగిందంటే.? తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి బీసీ మహిళకు రిజర్వేషన్ కేటాయించారు ఎన్నికల అధికారులు. దీంతో ఆ ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు మరో సర్పంచ్ అభ్యర్థి భర్త ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. ప్రణాళిక అమలులో భాగంగా మామిడి నాగమ్మ అనే మహిళను ఎన్నికల పోటీ నుంచి తప్పించే ప్రయత్నంలో.. ఆమె భర్త మామిడి యాదగిరిని కిడ్నాప్ చేసినట్టు సమాచారం. కిడ్నాపర్లు యాదగిరికి మూత్రం తాగించి, చిత్రహింసలు పెట్టి చివరకు పోలీసులకు అప్పగించారు. ఇదే సమయంలో యాదగిరి భార్య నామినేషన్ వేయడంతో కిడ్నాప ప్లాన్‌కు తెరపడినట్టయింది.

# తెలంగాణ వ్యాప్తంగా ఉత్సవాలు




**హైదరాబాద్, నవంబర్ 30 (నిజాయతి) :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025పై మంత్రులు అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ వేడుకలు రేపటి నుంచే ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. తెలంగాణను ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామో ఉత్సవాల ద్వారా తెలియజేస్తున్నామని అన్నారు.

**ఉత్సవాల వివరాలు:**

- డిసెంబర్ 1న మక్తల్‌లో ప్రారంభం
- డిసెంబర్ 2న కొత్తగూడెం
- డిసెంబర్ 3న హుస్నాబాద్
- డిసెంబర్ 4న ఆదిలాబాద్
- డిసెంబర్ 5న నర్సంపేట
- డిసెంబర్ 6న దేవరకొండ
- డిసెంబర్ 7న ఉస్మానియా యూనివర్సిటీ
- డిసెంబర్ 8న ఫ్యూచర్ సిటీలో సమ్మిట్ నిర్వహణ
- డిసెంబర్ 9 నుంచి భవిష్యత్ కార్యచరణ వివరణ

# ఘనంగా పడమటి ఆంజనేయ స్వామి కోనేరు పునః ప్రారంభం





**మక్తల్, నవంబర్ 30 (నిజాయతి) :** ఆదివారం మక్తల్ పట్టణంలో పడమటి ఆంజనేయస్వామి కోనేరును పునర్ నిర్మించి ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. గత కొన్ని దశాబ్దాలుగా మరుగున పడిన కోనేరును మంత్రి సొంత నిధులతో పునర్ నిర్మించారు. ఈరోజు పునర్ నిర్మించిన కోనేరుకు పూజలు చేసి మంత్రి సతీ సమేతంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పడమటి ఆంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 2 నుండి ప్రారంభం కానున్నాయని తెలిపారు వారం రోజులపాటు బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నామని తెలియజేశారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆంజనేయ స్వామి కోనేరు మరుగున పడిపోయిందన్నారు.




# కుమ్మర సంఘం రామన్నపేట మండలం సర్వసభ్య సమావేశం

**రామన్నపేట, నవంబర్ 30 (నిజాయితి) :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జయంతి రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, కోశాధికారి ఆమంచి రాజలింగం, ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ కోశాధికారి తాడూరి ఆంజనేయులు డిసిఎం గార్ల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహ మినీ ఫంక్షన్ హాల్ నందు రామన్నపేట మండలం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. గ్రామ కమిటీలను మరియు మండల కమిటీని 24 గ్రామాల అధ్యక్ష కార్యదర్శుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశం సభాధ్యక్షులుగా బొడ్డుపల్లి సైదులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రామన్నపేట మండల అధ్యక్షులుగా ఉట్కూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తాడూరు సైదులు, కోశాధికారి ఊట్కూరు సాయికుమార్, గౌరవాధ్యక్షులు బొడ్డుపల్లి సైదులు, ఉపాధ్యక్షులు పుస్కూరి నాగరాజు, బేక్కంటి వీరేశం, సహాయ కార్యదర్శి ఐలాపురం శ్రీనివాస్, ఆమంచి వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి మాసంపల్లి వెంకటేష్, గౌరవ సలహాదారులు ఉట్కూరి మల్లేశం, యువత విభాగం అధ్యక్షుడు చిట్టిమల్ల రవికుమార్, వృత్తిదారుల విభాగం అధ్యక్షుడు బెక్కంటి రాములుగారు, రాజకీయ విభాగం అధ్యక్షుడు ఊట్కూరి నరసింహాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం, జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా కోశాధికారి తాడూరి ఆంజనేయులు డిసిఎం, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాడూరు వెంకటేశం, ప్రచార కార్యదర్శి గుమ్మడిల్లి భాస్కర్, లీగల్ సెల్ విభాగం తాడూరు బాల మల్లయ్య, నల్లగొండ జిల్లా సభ్యులు అరూరి బాల నరసయ్య, రామన్నపేట మండలం కులస్తులు ఆధ్వర్యంలో మండల గ్రామ కమిటీలు ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ వార్డ్ మెంబర్ గా పోటీ చేసే కుమ్మర కులస్తులు రాష్ట్ర జిల్లా స్థాయి కమిటీ సభ్యులు మద్దతు ఉంటుంది అని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ కుమ్మరులు రాజకీయాలలో ముందుండాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరులను బిసి.బి నుండి బీసీ.ఏ లోకి మార్చాలని, పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని అన్నారు. ఇట్టి సమావేశానికి రామన్నపేట మండలం 24 గ్రామాల కుమ్మర కులస్తులు పాల్గొన్నారు.

గుర్రంపోడ్ మండలం ములకలపల్లి గ్రామసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన శాలివాహన కుమ్మర సోదరుడు బొడ్డుపల్లి లింగయ్యకు తెలంగాణ కుమ్మర్ల సంఘం 1355/7 నల్గొండ జిల్లా కమిటీ తరుపున నల్గొండ జిల్లా సంఘం అధ్యక్షులు చేతరాజు వెంకటేశ్వర్లు హార్థిక శభాకాంక్షలు



కొడారెడ్డి పల్లి గ్రామ సర్పంచగా ఏకగ్రివం చేయడం జరిగింది వెంకటయ్య అలియాస్ మోహన్ గారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు నిన్నటి దాకా మనలో ఒక్కడు



ఈరోజు గౌరవ సీఎం గారు మెచ్చిన సీఎం గారి గ్రామ సర్పంచిగా ఎన్నికై వ్యక్తి మన హహోం గార్డు అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నాను సీఎం గారి క్లాస్ మెంట్ కాబట్టి కొండారెడ్డిపల్లికి ఏకగ్రీవంగా సర్పంచి చేసిన మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ హహోంగార్డు అందరి తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్న
మీ ఏడుకొండలు

# నేడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ పర్యటన

- ప్రజాపాలన విజయోత్సవ సభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభం, శంకుస్థాపనలు

**మక్తల్, నవంబర్ 30 (నిజాయతి) :** తెలంగాణలో కొలువైన ప్రజాపాలన ప్రభుత్వం దిగ్విజయంగా రెండు సంవత్సరాల కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవాలను మక్తల్ నియోజకవర్గం నుండే డిసెంబర్ 1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం మంత్రి వాకిటి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా డిసెంబర్ 01న అనేక అభివృద్ధి పనులు చేపట్టపోతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు ప్రారంభం, శంకుస్థాపనలు చేస్తారని పేర్కొన్నారు. అనంతరం మక్తల్ పట్టణంలో బహిరంగ సభ ఉంటుందని అత్యధిక సంఖ్యలో జనసమీకరణ చేసి సభ విజయవంతం



చేయాలని కార్యకర్తలకు పిలునిచ్చారు. ఈ సమావేశంలో మక్తల్, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# క్యారమ్స్ ఆడిన అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ / దివ్యాంగుడు

**గద్వాల నవంబర్ 30 (నిజాయతి) :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన దివ్యాంగుడు అయిన మదిలేటి అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో క్యారమ్స్ ఆడారు. లక్ష్మీనారాయణ సార్ మాట్లాడుతూ.. దివ్యాంగులు అనేవారు ఈ సమాజంలో ఆత్మవిశ్వాసంతో ఉంటారని అన్నారు. అలాగే దివ్యాంగులు దివ్యమైన భావనతో, శక్తి సామర్థ్యాలతో, ఆత్మవిశ్వాసంతో, మనో ధైర్యంతో,, పట్టుదలతో, సకలాంగులతో పాటు దివ్యాంగులు చాలెంజుడుతో.. ఈ రోజుల్లో అన్ని రంగాలలో పని చేస్తున్నారని ఆయన అన్నారు. సమాజంలో వాళ్లు కూడా తక్కువ ఏం కాదని, అందరితో సమానమని ఆయన అభినందిస్తూ..



సాధారణ వ్యక్తులతో ఆడడం ఒక భాగం అయితే దివ్యాంగులతో ఆడడం అంత సాధ్యం కాదని తెలియజేశారు.

# మావోయిస్టులపై కేంద్రం పునరాలోచించాలి




మావోయిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ మాట్లాడుతూ మావోయిస్టు లతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చల ద్వారా పరిష్కార మార్గాన్ని ఎంచుకో వాలన్నారు.

**మంచిర్యాల, నవంబర్ 30 (నిజాయితి) :** మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మావోయిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు కలవేన శంకర్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మావోయిస్టు లతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చల ద్వారా పరిష్కార మార్గాన్ని ఎంచు కో వాలన్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మా బూటకపు ఎన్ కౌంటర్ తర్వాత దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు నిరసన తెలిపారన్నారు. మెజార్టీ ప్రజల ఆలోచనలను కేంద్రం గౌరవించా లన్నారు. అలాగే డిసెంబరు 26న రామకృష్ణపూర్‌లో సీపీఐ వంద సంవత్స రాల శత జయంతి ముగింపు బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్ని వ ర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. జిల్లాలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తు న్న సీపీఐ సర్పంచు, వార్డు సభ్యుల అభ్యర్థులను ప్రజలందరు గెలిపించా లని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, మిట్టపల్లి వెంకటస్వామి, చిప్ప నర్సయ్య, బొల్లం పూర్ణిమ, రేగుంట చంద్రశేఖర్, చంద్రకళ, మల్లయ్య, లింగయ్య, నగేష్, శ్రీనివాస్, దుర్గరాజ్, రా జమొగిలి, బానేష్, పోచన్న పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి



**కాగజ్‌నగర్, నవంబరు 30 (నిజాయితి)** బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. . పట్టణంలోని ఆయన నివాసంలో ఆదివారం బీజేపీకి చెందిన సిర్పూరు(టి) మాజీ ఎంపీపీ మాలతీ బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు

బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. . పట్టణంలోని ఆయన నివాసంలో ఆదివారం బీజేపీకి చెందిన సిర్పూరు(టి) మాజీ ఎంపీపీ మాలతీ బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరుపేదలను నట్టేట ముంచాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇంత వరకు అమలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ గతంలో చేపట్టిన పథకాలే నిరుపేదలకు వరంగా మిగిలినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. అలాగే ఈసుగాంలో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న వైన్ షాపును వెంటనే తొలగించాలన్నారు. ఈ విషయంలో పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ కూడా పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ ప్రజాదరణను చూసి కేంద్రం భయపడుతోంది

**దేశ ప్రజల్లో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భయపడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు....**




**హైదరాబాద్/న్యూఢిల్లీ నవంబరు 30 (నిజాయితి):** దేశ ప్రజల్లో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భయపడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. సోనియా, రాహుల్‌పై తాజాగా మరో ఎఫ్ఐఆర్ నమోదు కావడమే దీనికి తిరుగులేని సాక్ష్యమని ఆదివారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. రాహుల్‌ను రాజకీయంగా సవాల్ చేయలేక కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తూ బీజేపీ సర్కారు ఆయనపై తప్పుడు కేసులు బనాయిస్తోందని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసుపై దశాబ్ద కాలంగా విచారణ సంస్థలు దర్యాప్తు చేస్తున్నా ఒక్క ఆరోపణనూ నిరూపించలేకపోయాయన్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజల హక్కులు, సత్యం కోసం రాహుల్‌గాంధీ పోరాటం చేస్తున్నారని, అందుకే ఆయనంటే బీజేపీకి భయమని చెప్పారు. బెదిరింపులకు కాంగ్రెస్ ఏనాటికీ తలొగ్గబోదన్నారు.

**పార్లమెంటులో రాష్ట్ర సమస్యలను లేవనెత్తుతాం: చామల**

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో తెలంగాణకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ పనులు, ప్రజా సమస్యలను బలంగా లేవనెత్తుతామని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పార్టీ ఎంపీల ఫోరం కన్వీనర్ మల్లు రవి నేతృత్వంలో.. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రైల్, మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టు, పట్టణ స్థానిక సంస్థలకు అర్బన్ చాలెంజ్ ఫండ్, కొత్త రైల్వే మార్గాలకు ఆమోదం, వరంగల్, కొత్తగూడెం, పెద్దపల్లి విమానాశ్రయాలకు అనుమతులివ్వాలంటూ డిమాండ్ చేస్తామని చెప్పారు. అలాగే రాష్ట్రానికి అవసరమైన ఆర్థిక అనుమతులూ ఇవ్వాలని కోరతామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. థర్మల్ విద్యుత్తుకు సంబంధించి ప్రభుత్వం టెండర్లు పిలవకుండానే కుంభకోణాలు ఎలా జరిగాయంటూ హరీశ్‌రావును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్‌గౌడ్ ప్రశ్నించారు. హరీశ్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

# కోకా పేట కాదు - కోట్ల పేట.. ?



## కోకాపేటలో భూముల ధరలు సరి కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. ఇక్కడ భూములను కొనుగోలు చేస్తున్నది తెలుగు రాష్ట్రాల వారే కాదు

- కోకాపేటలో భూముల ధరకు రెక్కలు
- 3న మరో 2 ప్లాట్లకు హెచ్ఎండీఏ వేలం
- రూ.1200కోట్లకు పైగా వస్తుందని అంచనా
- ఇప్పటికే 4 ప్లాట్లతో 2,708కోట్ల ఆదాయం
- గతంలో 45ఎకరాలకు 3,319కోట్లు వస్తే
- తాజాగా 27 ఎకరాలకే 3900 కోట్లు

**హైదరాబాద్, నవంబరు 30 (నిజాయతి):** కోకాపేటలో భూముల ధరలు సరి కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. ఇక్కడ భూములను కొనుగోలు చేసేందుకు తెలుగు రాష్ట్రాల వారే గాకుండా.. కర్ణాటక, తమిళనాడు దక్షిణాది రాష్ట్రాలతోపాటు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన రియల్ ఎస్టేట్ సంస్థలు, డెవలపర్లు పోటీ పడుతుండడం ఆసక్తికరంగా మారింది. గత వారం రెండు దఫాలుగా నాలుగు ప్లాట్లను హెచ్ఎండీఏ వేలం వేయగా.. ఐదు ఎకరాల స్థలాన్ని ఎకరాకు రూ.151కోట్ల చొప్పున నలుగురు వ్యక్తులు దక్కించుకున్నారు. రెండు దఫాల్లో కలిపి మొత్తం నాలుగు ఓపెన్ ప్లాట్ల (దాదాపు 18ఎకరాల)ను విక్రయించగా.. హెచ్ఎండీఏకు రూ.2708 కోట్ల మేర ఆదాయం సమకూరింది. తాజాగా ఈ నెల 3వ తేదీన 4ఎకరాల విస్తీర్ణంలోని 19వ నంబర్ ప్లాటు, 4.04ఎకరాల విస్తీర్ణంలోని 20వ నంబర్ ప్లాటును వేలం వేసేందుకు హెచ్ఎండీఏ సిద్ధమవుతుండగా ఈ సారి ఎంత ధర పలుకుతుందోనన్న ఆసక్తి నెలకొంది. ఇటీవల 15వ నంబర్ ప్లాట్‌ను దక్కించుకోవడానికి పోటీపడిన సంస్థలే ఈ ప్లాట్లను కొనుగోలు చేసే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. రెండు ప్లాట్ల విక్రయంతో దాదాపు రూ.1200కోట్లపైగా ఆదాయం వచ్చే అవకాశాలున్నాయి.

**అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో..**

కోకాపేటలో అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలతో పలు లేఅవుట్లను హెచ్ఎండీఏ అభివృద్ధి చేసింది. 2022లో నియో పోలీసు, గోల్డెన్ మైల్ లేఅవుట్లలోని 49.94ఎకరాల విస్తీర్ణంలోని 8ప్లాట్లను విక్రయించగా.. సగటున ఎకరా రూ.40కోట్ల మేర పలికింది. అత్యధికంగా ఎకరాకు రూ.60కోట్లు వచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.2వేల కోట్ల ఆదాయం వచ్చింది. ఆ తర్వాత 2023 ఆగస్టులో 45.33ఎకరాలు అమ్మకానికి పెట్టి ఎకరాకు అప్‌సెట్ ధరను రూ.35కోట్లు నిర్ణయించగా.. అత్యధికంగా రూ.100కోట్లు పలికి రికార్డు సృష్టించింది. సగటున ఎకరం ధర రూ.73.23కోట్లు పలికింది. 45ఎకరాల విక్రయం ద్వారా హెచ్ఎండీఏకు రూ.3319కోట్ల ఆదాయం వచ్చింది. ప్రస్తుతం కోకాపేటలో ఎకరాకు రూ.99 కోట్ల కనీస ధరను హెచ్ఎండీఏ నిర్ణయిస్తే.. సగటున రూ.142.83కోట్ల దాకా పలికింది. రెండేళ్ల క్రితం నాటి సగటు ధరతో పోలిస్తే 97శాతం పెరుగుదల నమోదు కావడం గమనార్హం. ఈ సారి కేవలం 27ఎకరాలు అమ్మడం ద్వారానే రూ.3900కోట్లపైగా ఆదాయం వచ్చే అవకాశాలున్నాయి. కాగా, కొనుగోలు చేసిన స్థలాల్లో లగ్జరీ అపార్ట్‌మెంట్లను నిర్మిస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థలు.. ఇవి పూర్తయితే హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో తమకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని భావిస్తున్నాయి.

## హెూంగార్డుల ఆరోగ్యం మరియు ఆర్థిక భద్రత కోసం

# ఆరోగ్య బీమా తప్పనిసరి

## - జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్



**నాగర్‌కర్నూల్, నవంబర్ 30 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా సాయుధ దళాధిపతి కార్యాలయంలో హెూంగార్డ్ ఆరోగ్యం, ఆర్థిక భద్రత అంశంపై యాక్సిస్ బ్యాంక్ అధికారులతో అవగాహన కార్యక్రమాన్ని ఆర్ ఐ రాఘవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

పోలీస్ సిబ్బందికి యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ ఆరోగ్య బీమా పథకం గురించి వివరంగా తెలియజేశారు. ఈ బీమా చేసుకుంటే ఆరోగ్యం మరియు ఆర్థికపరంగా ఎలాంటి సమస్య ఉండదని కుటుంబానికి ఇది ఒక రక్షణ కవచంగా ఉంటుందని వివరించారు.



ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాఘవరావు మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది 24 గంటలు నిరంతరంగా పనిచేసేదని, ఈ పనిలో కొన్ని సందర్భాలలో ఒత్తిడికి గురి కావచ్చు, దాని వల్లన ఆరోగ్యానికి సంబంధించిన ఇబ్బందులకు కూడా గురి కావచ్చని, ఇలాంటి సందర్భాలలో మనకు ఒక ఆరోగ్య బీమా ఉంటే మనతో పాటు మన కుటుంబానికి ఒక రక్షణ కవచంగా మనల్ని ఆర్థికపరంగా నష్టపోకుండా ఎల్లప్పుడూ కాపాడుతుందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ ఆరోగ్య బీమాను తీసుకోవాలని సూచించారు.

# ముస్లిం మైనారిటీలు రాజకీయంగా ఎదగాలి

## -మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ

**అచ్చంపేట, నవంబర్ 30 (నిజాయితి) :** ముస్లిం మైనారిటీలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వార్డు మెంబర్ నుండి సర్పంచుల వరకు అవకాశం ఉన్న దగ్గర వదల కూడదు అవకాశం ఉన్న దగ్గర కచ్చితంగా పోటీ చేయాలి పోటీలో ఉండాలి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మంచి అవకాశం ఇస్తున్నారు మంచి పరిపాలన ప్రజా పరిపాలన అందిస్తున్న రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు అండగా నిలుస్తున్న సందర్భంగా అచ్చంపేట పట్టణంలో కూడా అచ్చంపేట ఎమ్మెల్యే నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సార్ గారు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారు స్త్రీలకు ఎన్నో కుట్టుమిషన్లు అందించారు ఈ విధంగా సంక్షేమ పథకాలు పొందాలి అంటే ముస్లిం మైనారిటీలు కూడా సర్పంచులుగా వార్డు నెంబర్ గా పోటీ చేయాలి గెలవాలి కాంగ్రెస్ పార్టీ మంచి అవకాశం ఇస్తుంది కాబట్టి మనమందరము కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి రాజకీయంగా మనము ఉంటేనే మనము మన నిరుపేద కుటుంబాలకు ముస్లిం మైనార్టీలు అత్యధిక వెనకబాటుతనంలో ఉన్నాము కాబట్టి గవర్నమెంట్ నుండి సంక్షేమ పథకాలు అన్ని విధాలుగా ఆదుకునే అవకాశం ఉంటుంది కాబట్టి ముస్లిం మైనారిటీ సోదరులు అవకాశమున్నతో చోట వార్డు నెంబర్ కార్డు నుండి సర్పంచుల వరకు పోటీ చేయాలని పోటీలో ఉండాలని కోరుకుంటున్నాను మహబూబ్ అలీ కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఐఎన్టియుసి తాలూకా అధ్యక్షులు అచ్చంపేట

